ప్రకాశం జిల్లా తేది:10.04.2024

**ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ గరుడ్ సుమిత్ సునీల్ ఐపియస్ గారు**

**ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునే విధంగా పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా కల్పిస్తున్న పోలీసులు**

**ఎన్నికలు ప్రశాంతంగా, ఎటువంటి గొడవలు లేకుండా సజావుగా నిర్వహించేలా గ్రామ ప్రజానీకం సహకరించాలని విజ్ఞప్తి**

**గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవు**

త్వరలో జరగబోవు ఎన్నికల నేపథ్యంలో ఓటర్లకు వినూత్న రూపంలో మాస్ అవేర్నెస్ క్యాంపైన్ ఆడియో & వీడియో మాధ్యమాల ద్వారా ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ గరుడ్ సుమిత్ సునీల్ ఐపియస్ గారు మరియు మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా గార్లు వై. పాలెం నియోజకవర్గంలోని పెద్దారవీడు పోలీస్ స్టేషన్ లిమిట్స్ లో అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదే విధంగా అడిషనల్ ఎస్పీ కె.నాగేశ్వరరావు కొండెపి నియోజకవర్గంలో టంగుటూరు పోలీసు స్టేషన్ లిమిట్స్ లో, అడిషనల్ ఎస్పీ(క్రైమ్) శ్రీధర్ రావు, మార్కాపురం నియోజకవర్గంలో తర్లుపాడు పోలీసు స్టేషన్ లిమిట్స్ లో AR అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు వై.పాలెం నియోజకవర్గంలో త్రిపురాంతకం పోలీసు స్టేషన్ లిమిట్స్ లో మరియు జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో SI, CI, DSP స్థాయి పోలీస్ అధికారులు 94 గ్రామాలు సందర్శించి ఓటర్లు కు అవగాహన కల్పించారు. గ్రామాల్లోని ప్రజానీకంతో మమేకమై అక్కడ నెలకొన్న తాజా పరిస్థితులను అధ్యయనం చేసి ఎలాంటి గొడవలు, సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు.

అలాగే 18 ముఖ్యమైన గ్రామాలలో సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. జిల్లాలో 20 ప్రాంతాలలో ఎన్నికల అక్రమాలను నిలువరించడానికి వాహన తనిఖీలు చేపట్టినారు.

గ్రామాల్లోని ప్రజలకు ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై ఏమి చేయవచ్చు/చేయకూడదు అనే విషయాలపై అవగాహన కల్పిస్తున్నారు. ప్రజలు ఎన్నికల నియమనిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఓటు హక్కు వినియోగించుకోవడం అందరి బాధ్యత, ఓటు హక్కు కలిగిన వారు అందరూ స్వచ్ఛందంగా నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవలెను. గ్రామాలు/కాలనీల్లో ఎన్నికల వేళ శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా గొడవలు/కొట్లాటలకు దూరంగా ఉండాలని, అందరూ సోదరభావంతో మెలగాలని, సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా, ఎటువంటి గొడవలు లేకుండా సజావుగా నిర్వహించేలా అందరు సహకరించాలని పోలీసులు కోరారు.

ప్రజలకు రక్షణ, భద్రత కలిగించడమే పోలీసుల ముఖ్య ధ్యేయమని, ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా, ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా, ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవడంలో పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పిస్తున్నారు. గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరిస్తున్నారు.

ఓటర్లకు అవగాహన:-

ఓటు హక్కు వినియోగించుకోవడం అందరి బాధ్యత,

ఓటు హక్కు కలిగిన వారు అందరూ స్వచ్ఛందంగా నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవలెను.

మద్యం, డబ్బు మరియు ఇతర ఉచితాలు వంటి ప్రలోభాలకు తలొగ్గకుండా నైతికంగా నిర్భయంగా విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలి.

ఓటర్లలో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ప్రకాశం జిల్లా పలు చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా ఫ్లాగ్ మార్చ్, ఎన్నికలపై అవగాహన సమావేశాలు, చెక్పోస్టు ఏర్పాటు చేయటం, ఏరియా డామినేషన్, బైండ్ ఓవర్, ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు, చెడు నడత కల్గిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించుట.

ఓటు హక్కు వినియోగించుకునే వారికి ముఖ్యమైన సూచనలు

క్యూ పద్ధతి పాటించండి మరియు మీ వంతు కోసం వేచి ఉండండి. పోలింగ్ కేంద్రం మరియు చుట్టుపక్కల ఎల్లప్పుడు శాంతిని కాపాడాలి. ECI సూచించిన విధంగా మీ ఐడి కార్డును చూపించండి. పోలింగ్ సిబ్బంది పట్ల మర్యాదగా ఉండండి. ఓటు ఎలా వేయాలో సూచనలను అనుసరించండి. ఓటు వేసిన తర్వాత పోలింగ్ స్టేషన్ నుండి నిశ్శబ్దంగా బయటికి రండి.

మీ ఓటు కోసం ఎలాంటి లంచం తీసుకోవద్దు.,మరొకరి తరుపున ఓటు వెయ్యడానికి ప్రయత్నించ వద్దు.పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి ఆటంకాలు కలిగించవద్దు, EVM/VVPATS పోల్ మెటీరియల్కి ఎలాంటి నష్టం కలిగించవద్దు, ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందిని అడ్డుకోవద్దు.

Q' లైన్ నిర్వహణ మరియు పోలింగ్ రోజున 100మీటర్ల పరిమితులు

ఓటర్లు వినియోగించే వాహనాలను పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల పరిధిలోపల అనుమతించరు. లౌడ్స్పీకర్లు, మెగాఫోన్ మరియు అరవడం లేదా క్రమరహితంగా వ్యవహరించడం అనుమతించబడదు.ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల లోపల అనుమతించబడవు. పోలింగ్ కేంద్రం వద్ద 'Q' లో ఉండండి మరియు మీ వంతు వరకు వేచి ఉండండి.పోలింగ్ కేంద్రానికి 100 మీటర్లలోపు ఎలాంటి పోస్టర్లు, బ్యానర్లు పెట్టకూడదు.

ఎన్నికల్లో సీ విజిల్ (cVIGIL App) యాప్... మీరూ వాడుకోండి ఇలా...!

ఈ యాప్ ద్వారా ప్రతి ఒక్క పౌరుడు తన దృష్టికి వచ్చిన ఎన్నికల ఉల్లంఘన కార్యక్రమాలను ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో ఎన్నికల విభాగం అధికారులు సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటారు.

జిల్లాలో ఎవరైనా ఎన్నికల నియమావళిని అతిక్రమించినట్లు సమాచారం తెలిస్తే సి-విజిల్ యాప్ ద్వారా, (లేదా) పోలీస్ డయల్ 112/100 ద్వారా (లేదా) 9121102266 వాట్సాప్ నెంబర్ ద్వారా సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ గారు ప్రజలకు సూచించారు.

ఓటు హక్కును వినియోగిద్దాం ప్రజాస్వామ్యాన్ని గెలిపిద్దాం....








